CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 98 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 14 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 98 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 14 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఇక జీవితంలో నగరిలో గెలవలేవు

### రోజాకు స్థానిక నేతల వార్నింగ్

- రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనన్న టీడీపీ నేతలు
- ఇకపై నగరిలో రోజా గెలవడం అసాధ్యమని స్పష్టీకరణ
- తాము పార్టీ మారడానికి రోజానే కారణమని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత రోజాపై సొంత నియోజకవర్గం నగరి టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనని, ఆమె అహంకారంతో మాట్లాడుతున్నారని

వివరాలు 2లో..

## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..
# విద్యతో పాటు విలువలు ముఖ్యం

- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వర్ో?త్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్
- పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ
- కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు

పెన్ పవర్ డెస్క్:విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ో?త్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో స్వర్ో?త్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు.





అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివృద్ధికి కృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు.పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల తరలింపు...
### జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ



- కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ
- సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో..

## తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...

### కొన్ని గంటల్లోనే నిధులు మంజూరు చేసిన పవన్



- అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం తక్షణ స్పందన
- మా ఊరికి రోడ్డు లేదని చెప్పడంతో గంటల వ్యవధిలోనే చర్యలు
- మడకశిర నియోజకవర్గంలోని తంబలహెట్టి గ్రామానికి రోడ్ల నిర్మాణం
- రెండు రోడ్ల కోసం మొత్తం రూ.6.2 కోట్ల నిధులు మంజూరు

పెన్ పవర్ డెస్క్:ఇటీవల వరల్డ్ కప్ భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక చేసిన ఒక విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గంటల వ్యవధిలోనే స్పందించి, ఆమె స్వగ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పరిపాలనలో తనదైన వేగాన్ని చూపిస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. తన స్వగ్రామమైన మడకశిర నియోజకవర్గం, అమరాపురం

వివరాలు 2లో..

## ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..
# హాజరుకానున్న సీఎం చంద్రబాబు



- కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్
- ఈ నెల 16న అపాయింట్‌మెంట్ లెటర్లు
- మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు

వివరాలు 2లో..

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..
# భూములివ్వకుంటే సేకరణే!

- అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం
- ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు
- సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్
- ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి



వివరాలు 2లో..

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- కాగ్నిజెంట్ రాకతో వేలాదిగా ఉద్యోగావకాశాలన్న మంత్రి
- గత ప్రభుత్వ హయాంలో విశాఖ గంజాయి హబ్‌గా మారిందని విమర్శ
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందన్న వాసంశెట్టి సుభాశ్

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా, ఐటీ–పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇటీవల విశాఖలో ప్రారంభమైన కాగ్నిజెంట్ సంస్థ ద్వారా వేలాది ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక

వివరాలు 2లో..





## ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు

### మైక్రోసాఫ్ట్ ఇండియా హెడ్ పునీత్ చందోక్



- స్థిరమైన ఉద్యోగాల శకం ముగిసిందన్న పునీత్
- ఏఐ ఉద్యోగాలను దొంగిలించదు, వాటి స్వరూపాన్ని మారుస్తుందని వెల్లడి
- నేర్చుకోవడానికి నిరాకరించడమే ఉద్యోగాలకు అసలైన ముప్పు అని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రస్తుత ఉద్యోగాల భవిష్యత్తుపై మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్ ప్రపంచంలో స్థిరమైన, దీర్ఘకాలిక ఉద్యోగాలు అనుభవిస్తున్న మన తరమే చివరిదని, భవిష్యత్తులో ఉద్యోగాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్‌లో భాగంగా సీఈఓ సత్య నాదెళ్ల కార్యక్రమం

వివరాలు 2లో..

## మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్



- మరోసారి వార్తల్లో తిరువూరు ఎమ్మెల్యే
- సొంత పార్టీ మండల అధ్యక్షుడిపై వాట్సాప్ స్టేటస్‌తో ఆరోపణలు
- పేకాట క్లబ్ నడుపుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి వివాదానికి కేంద్ర బిందువుగా మారారు. సొంత పార్టీ నేతలే లక్ష్యంగా

వివరాలు 2లో..

## రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య.. పని చేయకుండానే పదవులా?



- పనితీరు చూపించకుండానే ఉన్నత పదవులు ఆశిస్తున్నారని భగవంత్ మాన్ ఎద్దేవా
- ముందు పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో అధికారాన్ని సంపాదించుకోవాలి కానీ డిమాండ్ చేయకూడదని హితవు

వివరాలు 2లో..

## మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన చర్యలతో విజయం సాధిస్తాం

- ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యాఖ్య
- భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న అనిల్ చౌహాన్
- విధుల్లో నిర్లక్ష్యం పనికి రాదని, ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులన్న అనిల్ చౌహాన్



పెన్ పవర్ డెస్క్:మాటలతో యుద్ధాలను గెలవలేమని, స్పష్టమైన చర్యల ద్వారానే విజయం సాధ్యమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రకటనలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ కు ఇక ఛాన్స్ లేనట్లేనా? రీజన్ అదేనా?

వైఎస్ జగన్ ఆశలు 2029 ఎన్నికల్లో కూడా నెరవేరేటట్లు కనిపించేటట్లు లేదు. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసినప్పటికీ వారు జనంలో ఉంటున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటేనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం ప్రజల్లోకి బాగా వెళ్లినట్లు కనిపిస్తుంది. కూటమి కలిసి ఉన్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండకపోవచ్చని ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి వారు కూడా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుల రాజకీయాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. అదే సమయంలో కూటమి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను విస్మరించడం లేదు.

**మూడు జిల్లాలు మినహా...**

వైసీపీకి ప్రస్తుతం రాయలసీమలోని మూడు జిల్లాల్లో తప్పించి ఎక్కడా బలం పుంజుకోలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రాయలసీమలోనూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో మాత్రమే వైసీపీ ఈ రెండేళ్లలో కాస్త పుంజుకుందని, కానీ కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నది విశ్లేషకుల అంచనా. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు కొన్ని ప్రజల్లో అసంత ృప్తికి గురి చేసినప్పటికీ అది వైసీపీకి ప్లస్ అయ్యేంతగా లేవన్నది వాస్తవం. ఎందుకంటే కొద్దో గొప్పో.. బతిమాలి కేంద్రం నుంచి నిధులను తీసుకు రావడంలో చంద్రబాబు ఒకింత సక్సెస్ అవుతుండటంతో వైసీపీ వైపు చూసే అవకాశం లేదంటున్నారు.

**కూటమి కలిసి ఉన్నంత కాలం...**

ముఖ్యంగా పవన్ కల్యాణ్ వంటి వారు కూటమిలో మిత్రులుగా ఉండటం కూడా కలిసి వచ్చే అంశమే. జనసేనకు ఓటింగ్ లేకపోయినా సామాజికవర్గం, ఫ్యాన్స్ బలం పోలింగ్ కేంద్రాల వద్ద కూటమికి అండగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేశ్ లు నిత్యం జనంలో ఉండటంతో పాటు సమస్యల పరిష్కారానికి కొద్దో గొప్పో క ృషి చేయడం కూడా కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. కూటమికి, జగన్ ప్రభుత్వానికి మధ్య పోలిక పెట్టి చూస్తే పెద్దగా తేడా లేకపోవడం కూడా ఎన్డీఏ విజయానికి దోహదపడతాయంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో లెక్కలు మారే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటి వరకూ అయితే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ ఛాన్స్ లేనట్లేనని అంటున్నారు.

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

# భూములివ్వకుంటే సేకరణే!

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర?యం తీసుకుంటామని తెలిపారు.

తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర?యిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# కోటి సంతకాల తరలింపు...

## జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

## ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

# హాజరుకానున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు.

డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య..

# పని చేయకుండానే పదవులా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పంజాబ్ కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. క్షేత్రస్థాయిలో పనితీరు కనబరచకుండానే ఉన్నత పదవులు ఆశించడం వారిద్దరిలో ఉన్న ప్రధాన సమస్య అని ఆయన ఎద్దేవా చేశారు."నన్ను ప్రధానిని చేయండి, నేను ఏదో ఒకటి చేస్తాను అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ దేశ ప్రజలు మాత్రం.. ముందు మీరు ఏదైనా చేసి చూపించండి, ఆ తర్వాతే మిమ్మల్ని ప్రధానిని చేసే విషయం ఆలోచిస్తాం అంటున్నారు" అని మాన్ అన్నారు.

పంజాబ్‌లో నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు. "నన్ను ముఖ్యమంత్రిని చేయాలని సిద్ధూ పంజాబ్ ప్రజలను కోరుతున్నారు. కానీ, ముందు మీ పనితీరు చూపించండి, ఆ తర్వాత ఆలోచిస్తామని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు" అని మాన్ తెలిపారు. అధికారాన్ని డిమాండ్ చేయడం కాదని, ప్రజాస్వామ్యంలో దాన్ని పనితీరుతో సంపాదించుకోవాలని హితవు పలికారు.

ఇటీవల నవజ్యోత్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్.. పంజాబ్ కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో భగవంత్ మాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాంగ్రెస్‌లో జవాబుదారీతనం, స్పష్టత లేవనడానికి ఇలాంటి బహిరంగ విమర్శలే నిదర్శనమని ఆయన పరోక్షంగా అన్నారు.

# ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు

- మొదటి పేజి తరువాయి

సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మీరూ నేనూ స్థిరమైన ఉద్యోగాలు కలిగి ఉండే చివరి తరం. మన పిల్లలు వివిధ రకాల పనుల పోర్ట్‌ఫోలియో (గిగ్ వర్క్) చేపడతారు" అని చందోక్ స్పష్టం చేశారు. ఏఐ ఉద్యోగాలను దొంగిలించదని, కేవలం వాటిని విడదీస్తుందని (అన్‌బండిల్) ఆయన వివరించారు. ఒకప్పుడు ఏదైనా ఒకటి నేర్చుకుని, జీవితాంతం అదే నైపుణ్యంతో కెరీర్‌లో కొనసాగే విధానం ఇకపై పనిచేయదని తెలిపారు.

మారుతున్న కాలంలో అసలైన ముప్పు టెక్నాలజీ కాదని, నేర్చుకోవడానికి నిరాకరించడమేనని చందోక్ హెచ్చరించారు. "ఈ కొత్త ఏఐ యుగంలో నిజమైన పింక్ స్లిప్ ఆటోమేషన్ కాదు, నేర్చుకోవడానికి నిరాకరించడమే" అని ఆయన అన్నారు. ప్రతిరోజూ అప్రస్తుతం కాకుండా ఉండేందుకు నిరంతరం యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని, నేర్చుకోవడమనేది ఆక్సిజన్ మాస్క్ లాంటిదని ఆయన పోల్చారు.

ఇదే కార్యక్రమంలో మాట్లాడిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, ఏఐ యుగంలో డేటా అత్యంత కీలకమైన ఆస్తి అని అన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ఏఐ సాధనాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మహారాష్ట్రలో సైబర్ భద్రత కోసం ప్రవేశపెట్టిన టూల్స్ వల్ల నాగ్‌పూర్‌లో సైబర్ నేరాల దర్యాప్తు సమయం 80 శాతం తగ్గిందని ఉదహరించారు. అదానీ సిమెంట్, యస్ బ్యాంక్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థలతో కలిసి ఏఐ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.ఏఐ యుగంలో రాణించాలంటే నిరంతర అభ్యసనం, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్న వేళ, చందోక్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన

# చర్యలతో విజయం సాధిస్తాం

- మొదటి పేజి తరువాయి

శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర?యాలను అమలు చేయడం ద్వారానే నిజమైన ద ృఢత్వం లభిస్తుందని అన్నారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరుచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు తలెత్తుతున్నాయని పాకిస్థాన్‌కు పరోక్షంగా బదులిచ్చారు.అదే సమయంలో, మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండటం, సాయుధ దళాల నైపుణ్యం, ద ృఢమైన వ్యవస్థలు భారత్‌కు బలమని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందిందని కొనియాడారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితులనూ ఉపేక్షించేది లేదని, ఎవరి తప్పులకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవని, ఇప్పుడు సాంకేతికతదే కీలక పాత్ర అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇక జీవితంలో నగరిలో గెలవలేవు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. ఈరోజు నగరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీశైలం బోర్డు మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, పలువురు ఎంపీపీలు రోజాపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ.. "నగరిలో రోజా రాజకీయ భవిష్యత్తు ముగిసింది. ఇక ఆమె జీవితంలో ఇక్కడ గెలవలేదు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయి. 'ఓ అబ్బకు పుట్టావా' అంటూ ఆమె మాట్లాడటం బాధాకరం. ఆమె ఎవరికి పుట్టారో తెలుసుకోవాలి. నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిపోయింది రోజానే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం" అని హెచ్చరించారు.మరో నేత, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రోజా ఫ్రస్టేషన్‌తో మదమెక్కి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేము పార్టీ మారలేదు. టీడీపీ తరపున రెండుసార్లు ఓడిపోయి, పార్టీ మారి మా దయతో ఎమ్మెల్యే అయింది రోజానే. 2014కు ముందు ఆమె ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఏంటి? ఆమె వల్లే మేము పార్టీ మారాం" అని స్పష్టం చేశారు.సీనియర్ నేత అమ్ములు మాట్లాడుతూ.. "మేము సాయం చేస్తేనే రోజా నిలబడ్డారు. ఆమె, ఆమె కుటుంబం నగరిని దోచుకున్నారు. ఆమె నోటి వల్లే రాష్ట్రంలో వైసీపీకి ఈ గతి పట్టింది. నోరు అదుపులో పెట్టుకోకపోతే సహించేది లేదు" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...

- మొదటి పేజి తరువాయి

మండలం, హేమావతి పంచాయతీ పరిధిలోని తంబలహెట్టికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను దీపిక ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఆమె వినతిని స్వీకరించిన పవన్ కల్యాణ్, రోడ్డు వేయిస్తానని అక్కడికక్కడే హామీ ఇచ్చారు.ఆ హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. రోడ్లను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేశారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టి వరకు 5 కిలోమీటర్ల రోడ్డుకు రూ.3 కోట్లు అవసరమని అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ అంచనాలకు ఉప ముఖ్యమంత్రి వెంటనే ఆమోదం తెలిపి, మొత్తం రూ.6.2 కోట్ల నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే హామీ ఇవ్వడమే కాకుండా, గంటల వ్యవధిలోనే నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, పెడుతున్న పోస్టులు రాజకీయంగా ప్రకంపనలు స ృష్టిస్తున్నాయి. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణల వివాదం ఇంకా చల్లారకముందే, ఆయన మరో కొత్త వివాదానికి తెరలేపారు.తాజాగా, విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావును టార్గెట్ చేస్తూ కొలికపూడి పెట్టిన వాట్సాప్ స్టేటస్ దుమారం రేపుతోంది. "నువ్వు దేనికి అధ్యక్షుడివి? పేకాట క్లబ్‌కా? కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ మ్యాచ్. పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే.. నువ్వు నిజంగా రాయల్" అంటూ ఆయన తన స్టేటస్‌లో ఘాటుగా విమర్శించారు. రాయల సుబ్బారావు, ఎంపీ కేశినేని చిన్ని వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కొలికపూడి ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.గతంలో ఎంపీ కేశినేని చిన్నిపై కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించేందుకు చిన్ని డబ్బులు డిమాండ్ చేశారని, మాఫియాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ కావడంతో పార్టీ క్రమశిక్షణా సంఘం విచారణ జరుపుతోంది. ఈ కమిటీ ముందు హాజరై కొలికపూడి వివరణ కూడా ఇచ్చారు.పాత వివాదంపై క్రమశిక్షణా కమిటీ ఇంకా ఎలాంటి నిర?యం తీసుకోకముందే, కొలికపూడి మరోసారి సొంత పార్టీ నేతపై ఆరోపణలు చేయడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త వివాదంపై టీడీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

వైసీపీ నేతలు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో విశాఖను గంజాయి, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కాగితాలపై పెట్టుబడులు చూపించి, నకిలీ పెట్టుబడిదారుల పేరుతో భూములు కేటాయించే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఈ విధానాల వల్లే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు.మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయంగా హాస్యాస్పదంగా ఉందని సుభాశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత తీసుకొచ్చామని మంత్రి వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, సీఎం చంద్రబాబు ప్రతి పెట్టుబడిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివ ృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.

# విద్యుత్ ఆదాపైప్రజలకు అవగాహన కల్పించండి- -కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు డిసెంబర్ 13 పెన్‌పవర్ :** విద్యుత్ ఆదా చేసే విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి అన్నారు.స్థానిక కలెక్టరేట్‌లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్‌ను,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ విద్యుత్ ఆదా చేయడం,విద్యుత్ ఉత్పత్తి చేయడమేనని,సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగం ,పొదుపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ నెల 14వ తేది నుండి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని,స్టార్ రేటేడ్ ఉన్న ఎల్ఇడి బల్బులు నాణ్యమైన విద్యుత్ పరికరాల వినియోగం,విద్యుత్ వినియోగం పై విద్యుత్ పొదుపు చేయడం పై ప్రజలకు అవగాహన సవావేశాలు, ర్యాలీలు,నిర్వహించాలన్నారుఈ కార్యక్రమంలో విద్యుత్ పర్యవేక్షక



ఇంజనీర్ పి.సాల్మన్ రాజు,ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ (ఆపరేషన్స్)కె.ఎం.అంబేద్కర్.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( టెక్నికల్) టి.శశిధర్.తదితర అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నెక్కింటి బుజ్జిని సత్కరించిన పెదపళ్ళ వైసిపి నాయకులు..



**ఆలమూరు,పెన్ పవర్, డిసెంబర్ 13:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, పెదపళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కింటి వెంకటరాయుడు (బుజ్జి)ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు రావడంతో. శనివారం పెదపళ్ళ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు బుజ్జి నివాసానికి చేరుకుని పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సామర్థ్యానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ నియామకం పట్ల వారు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడలు ద్వారా అనేక లాభాలున్నాయి



- ఉపాధ్యాయ క్రీడాకారులకు ఈ వేదిక సువరా?వకాశం
- ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి

**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** ఉపాధ్యాయులకు క్రీడల పట్ల మరింత ఆసక్తి కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం మంచి వేదికలు కల్పిస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం మండలం బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో శనివారం రంపచోడవరం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమెకు క్రీడల నిర్వహణ కమిటి వారు ఘన స్వాగతం పలికారు. అనంతరం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల టోర్నమెంట్ ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల్లో దాగివున్న క్రీడా సూర్తేని ప్రోత్సహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులపై పని భారం ఎక్కువగా ఉంటే దానిని చాలా మట్టుకు సరళం చేసినట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు వారిలో దాగివున్న క్రీడా ప్రతిభకు ఇలాంటి వేదికలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రతీ మండలంలోనూ ఈ పోటీలు నిర్వహించినట్లు అక్కడ గెలుపొందిన వారికి ప్రస్తుతం డివిజన్ స్థాయిలో ఈ పోటీలు నిర్వహణ సాగుతుందని తెలిపారు. ఇక్కడ క్రికెట్, త్రో బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా, రాష్ట్ర అలా పై స్థాయిలో పాల్గొంటారని తెలియజేశారు. ఎప్పుడు ఉరుకులు పరుగులు మధ్య విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు ఇలాంటి ప్రశాంత వాతావరణం చాలా అవసరం అని కొనియాడారు. క్రీడల ద్వారా కేవలం పోటీ తత్వమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇక్కడ గెలుపొందడమే కాకుండా పై స్థాయిలో కూడా మన డివిజన్ కి మంచి గుర్తింపు తేవాలని ఉపాధ్యాయ క్రీడాకారులకు సూచించారు.

కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, తెదేపా నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్నదొర, రంపచోడవరం ఏరియా ఆసుపత్రి కమిటి సభ్యులు చోటు, సీతపల్లి గడి బాపనమ్మ తల్లి గుడి సభ్యులు సిద్ధా వెంకన్నదొర,వ్యాయామోపాధ్యాయులు సంఘం జిల్లా కార్యదర్శి కె. భవాని, మండల విద్యా శాఖాధికారి ఆర్.ఎల్. శ్రీనివాసరావు, ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ బాలరాజు, మండల కో ఆర్డినేటర్ బి. రవికుమార్, అడ్డతీగల మండల విద్యాశాఖాధికారి పి. శ్రీనివాస్ రావు, కేవీ రాఘవులు, డివిజన్లోని పలు మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లిలో ఘనంగా గౌరీదేవి అమ్మవారికి సారె సమర్పణ.

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తుమ్మలపల్లి రమేష్.**



**కిర్లంపూడి పెన్ పవర్, డిసెంబర్ 13:**కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో గౌరీదేవి ఉత్సవాలను పురస్కరించుకొని గౌరీదేవి అమ్మవారికి సారె పెట్టే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిధులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ, మాజీ ఎంపిటిసి భీశెట్టి సూరిబాబు, గెద్దనాపల్లి జనసైనికులు ఆకుల నవీన్,గంధం ప్రభాకర్, ఎల్లపు దొరబాబు, చిక్కాల భగవాన్ నిమ్మల శ్రీను, ఆకుల సురేంద్ర, దేశెట్టి రాంబాబు, గౌతమ్ విజయకుమార్, పిట్టల అభి, సీరం శివప్రసాద్, కొమారి దుర్గాజి నిమ్మల సాయి, నిమ్మల నాగేంద్ర,కాయల మణికంత, వల్లూరు మురళి దత్త, అడ్డాల శ్రీరామ్, వంశీ, పండు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లి అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు.నగదు అందించిన తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి పెన్ పవర్, డిసెంబర్ 13:**కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో చక్రాంతి అమ్మిరాజు, చక్రాంతి ప్రసాద్ రెండు కుటుంబాల కు చెందిన తాటాకుల ఇల్లు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్ వారికీ 50 కేజీల బియ్యంతోపాటు కొంత నగదును సహాయం అందించారు.ప్రభుత్వ అండగా ఉంటుందని వెంటనే ప్రభుత్వాధికారులకు ఆదేశాలు అందించి, తక్షణమే వారికి ప్రభుత్వం నుంచి సాయం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గెద్దనాపల్లి జనసైనికులు ఆకుల నవీన్, గంధం ప్రభాకర్,నిమ్మల శ్రీను,ఎల్లపు దొరబాబు ఆకుల సురేంద్ర, దేశెట్టి రాంబాబు, గౌతమ్ విజయకుమార్, పిట్టల అభి, సీరం శివప్రసాద్,కాయల మణికంత, చిక్కాల భగవాన్ కొమారి దుర్గాజి నిమ్మల సాయి, నిమ్మల నాగేంద్ర, వల్లూరు మురళి దత్త, అడ్డాల శ్రీరామ్, వంశీ, పండు తదితరులు పాల్గొన్నారు




# కాకినాడ నగర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

## నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 13:**కాకినాడ నగర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గాల సలహాలు–సూచనలతో రాబోయే కాలంలో కాకినాడను మరింత అభివృద్ధి చేస్తామని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు. శనివారం స్థానిక సరోవర్ పోర్టికో హొటల్లో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొండబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించి, నగర అభివృద్ధిపై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ, "ప్యారడైజ్ సిటీగా పేరుగాంచిన కాకినాడను రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం. నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలి" అన్నారు. పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశంలో నగర ప్రముఖులు, మాజీ పార్లమెంట్ సభ్యులు చిట్టూరి రవీంద్ర, కాకినాడ సీపోర్ట్స్ సీఈవో మురళీధరన్, గట్టి సత్యనారాయణ, వై.డి. రామారావు, గ్రంధి నారాయణరావు తదితరులు నగర అభివృద్ధి ప్రణాళికలపై తమ విలువైన సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, డాక్టర్ వ్రడెవు రవి, డాక్టర్ ఆనంద్, బాదం సుందర్రావు, గాదం మహేష్, ఇంజనీర్ రాజశేఖర్, చోడే అనిల్, నెక్కంటి శ్రీనివాస్, మల్లిపూడి వీరు, జవహర్ అలీ, వక్కలంక రామకృష్ణ, చిట్ల కిరణ్, లోటస్ సత్యకుమార్, జి. మూర్తి, ఎస్వీఎం చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండల మహాసభలో నూతన కమిటీ ఎన్నిక



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 13:**ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాల్ లో యు టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు టి. రామక ృష? అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కొప్పిశెట్టి శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర యు టి ఎఫ్ కార్యదర్శి ఎస్. జ్యోతిబసు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు పి. సురేంద్ర పరిశీలనలో నూతన ఆత్రేయపురం మండల యు టి ఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షులుగా ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, అధ్యక్షులుగా టి. రామక ృష?, సహాధ్యక్షులుగా ఎం. సురేష్ బాబు, డి.డి. లక్ష్మీ దేవి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. సుధాకర బాబు, కోశాధికారిగా కడలి ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఈ సందరరేగా నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ కోసం యు టి ఎఫ్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

- మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.**
కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని భీమోలు గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు గంగ్రోతు శ్రీనివాసరావు కొనియాడారు. గ్రామానికి చెందిన వేములూరి క్రాంతి బాబు అనారోగ్యం బారిన పడ్డారు. ఆయన ఆరోగ్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 88 వేల 793 రూపాయల చెక్కును టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దాకారపు అప్పారావు, కూటమి నాయకులతో కలిసి బాధితులకు అందజేశారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ఆదేశాల మేరకు తాము చెక్కును అందజేస్తున్నమన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యంబారిన పడిన వారిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకొని మానవత్వాన్ని చాటుకుంటుందని అన్నారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే వెంకట్రాజు పేదల పాలిట దైవంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్నారన్నారు. ఈ సందరరేగా బాధిత కుటుంబీకులు, కూటమి నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో | కానిస్టేబుళ్ల శిక్షణ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 13:**రాష్ట్రంలో నూతనంగా నియామకం పొందిన పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ఏర్పాట్లు ను శనివారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పరిశీలించారు. ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు . శిక్షణా కార్యక్రమాలకు అంతరాయం లేకుండా సమగ్రంగా సాగేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణా కేంద్రంలోని బ్యారక్‌లు, క్లాస్‌రూములు, పరేడ్ గ్రౌండ్, మౌలిక సదుపాయాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత వంటి ప్రధాన విభాగాలను పరిశీలనచేసి, మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ తో పాటు బెటాలియన్ కమాండ్మెంట్ పి. సత్తిబాబు , అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. బి. ఎమ్ మురళిక ృష?, డిఎస్పీ (ఎస్ బి) బి. రామక ృష? , డి టి సి ఇన్స్పెక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యశ్వరరావు , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శ

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** సీతానగరం మండలంలోని సింగవరం రాపాక రఘదేవపురం చినకొండేపూడి గ్రామాల్లో ఇటీవల మ ృతి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శనివారం నాడు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మ ృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోత్స్న, చల్లమల్ల సుజీరాజు ఎంపీటీసీకొమ్మిరిశెట్టి వెంకటేశ్వరరావు, గంటా శీను, చోక్క శీను, పరిమి వీర్రాజు, చీర్ల పోసియ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా

- పిఎసిఎస్ ల్లో రుణాల పంపిణీపై కఠిన నిబంధనలు
- జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకట రమణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:**తూర్పు గోదావరి జిల్లాలో యూరియా పంపిణీలో రైతులు ఇబ్బందులు లేకుండా, రైతులు నిలబడాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ పి ఏ సి ఎస్ ల సీఈఓలకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా సహకార అధికారి ఎమ్ వెంకట రమణ శనివారం తెలియ చేశారు. రైతులు అవసరానికి మించి ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయవద్దన్నారు.

జిల్లాలోని 107 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలకు ఈ మేరకు అవగాహనా కల్పించి నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా లో సూచనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. యూరియా సరఫరా లో రైతులు నిలబడే క్యూ లైన్ల వద్ద నీడ, తాగునీరు, కుర్చీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులు లైన్లలో ఉండాల్సిన అవసరం లేకుండానే, వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారులు ఇచ్చిన స్లిప్ ల ఆధారంగా రైతు సేవ కేంద్రం వారీగా దశలవారీగా పంపిణీ చేయాలన్నారు. పంట నమోదు వివరాలు ప్రతి పిఎసిఎస్ లో రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అవసరమైతే రైతు సేవ కేంద్రం వద్దనే నేరుగా యూరియా పంపిణీ చేయాలి. యూరియా సరఫరా జరిగే సమయంలో గ్రామ , మండల వ్యవసాయ అధికారుల సమక్షంలోనే పంపిణీ జరగాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో




యూరియా కొరత లేదని, వరి నాట్లు ప్రక్రియ వేగం అందుకోలేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

ఈ సందరరేగా జరిగిన సదస్సులో పిఎసిఎస్ ల్లో రుణాల పంపిణీపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. అన్ని రుణాలు కేవలం అకౌంట్ పేయి ద్వారానే జారీ చేయాలన్నారు. పంట రుణాల కోసం , బేరర్ చెక్కుల జారీని నిలిపివేయాలని, నగదు రూపంలో రుణాల పంపిణీ పూర్తిగా నిషేధమన్నారు. లబ్ధిదారుల నుంచి ఖాళీ వోచర్లు, ఖాళీ సంతకం పత్రాలు సేకరించడం నిషేధమన్నారు. అన్ని పిఎసిఎస్ లు ,ఈ పాసులు సాఫ్ట్‌వేర్ ద్వారా కంప్యూటరీ కరించిన అకౌంటింగ్ ను రోజువారీగా నిర్వహించాలన్నారు. ఈ ఆదేశాల అమల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మాజీ ఎంపీ భరత్ రామ్ అనుచరుల నుంచి రక్షణ కల్పించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13**:నగరంలోని ఒక ప్రైవేటు ఆర్థిక సంస్థ తమకు ఇచ్చిన రుణం వసూలు చేయడంలో భాగంగా ఆ సంస్థ ఏజెంట్లు తమ పట్ల అసభ్యంగా తిట్టి, భౌతిక దాడి చేశారని కోటగుమ్మం ప్రాంతానికి చెందిన మహిళా ఫ్యాన్సీ వ్యాపారులు టి. రమణమ్మ, పి.శ్రీదేవి, జె.ఈశ్వరి పి దుర్గా తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారం అభివ ృద్ధి నిమిత్తం ముత్తూట్ ఫైనాన్స్ నుంచి రూ.50 వేల రూపాయలు రుణం తీసుకున్నామని, ఇంకా 5000 రూపాయలు బాకీ పడ్డామని తెలిపారు. రుణం వసూళ్ళ కోసం ఆ సంస్థ నుండి మట్ట సాయి అనే వ్యక్తి గత నెల 26వ తేదీన తమ ఇంటికి వచ్చి మహిళలు అని చూడకుండా తమ పైన ,తమ మాల దారణ తమ కుమారుడు పైన భౌతిక దాడి చేసి గాయపరిచారన్నారు. మట్ట సాయి వెనుక మాజీ ఎంపీ భరత్ రామ్ అనుచరుడు, కోట గుమ్మం సెంటర్లో ఫైనాన్స్ వ్యాపారం చేసే షేక్ సుభానిషేక్ సుభాని మరికొందరు వ్యక్తులతో కలిసి పడాల శీను, మరికొందరిపై భౌతిక దాడి చేశారన్నారు. ఈ దాడిపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని వారు తెలిపారు. మాజీ ఎంపీ అనుచరులైన మట్ట సాయి, షేక్ సుభాని వారి అనుచరుల నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, నిందితులపై చర్యలు తీసుకోవాలని, తమకు పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 13:** జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి ఎజ్రా శాస్త్రి, నిర్మల శాస్త్రి ఆధ్వర్యంలో గ్రేస్ మందిర్ యూత్ వారు శుక్రవారం రాత్రి స్థానిక రైస్ మిల్ ఆవరణలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం ప్రేమ శాంతి సేవ భావాలకు ప్రతీక అని అన్నారు .సువార్త ప్రసంగికురాలు బ్లెస్సి వెస్లీ క్రీస్తు పుట్టుకను గూర్చి లోక రక్షకుడు ఏసయ్యా అని క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం అని ఆమె అన్నారు. బి ఎజ్ర శాస్త్రి, నిర్మల శాస్త్రిలు ఏసుక్రీస్తు నామము ఎంతో గొప్పదని కొనియాడారు. చిన్నారులు క్రీస్తు జన్మదినాన్ని అన్యజనులకు తెలియపరిచేలా న ృత్యాలు ప్రదర్శించారు. అనంతరం క్రిస్మస్ గీతాలను వినిపించారు. సమీప గ్రామాల నుండి వేలమంది విశ్వాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, జిలుగుమిల్లి సర్పంచ్ సిరి జగదాంబ, వీరభత్తుల ధనుంజయరావు, కొప్పుల సత్యనారాయణ ,యు పి ఎఫ్, యూపీఏ సేవకులు, తెలంగాణ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కి కొత్త ద్వారాలు..

- మండపేట అప్ గ్రేడ్ పై
- వివివి చౌదరి హర్షం.



**మండపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:**మండపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కావడం పట్ల మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి. చౌదరి (కూర్మాపురం అబ్బు) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ కీలక నిర?యం మండపేట అభివ ృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుతుందని తెలిపారు. ఈ అప్‌గ్రేడేషన్ సాధనలో నిరంతరం క ృషి చేసి కీలకపాత్ర పోషించిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కి ఆయన హ ృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రతి అభివ ృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ స్థాయి పెరగడం వల్ల పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు, అభివ ృద్ధి ప్రాజెక్టులు వేగవంతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మండపేట నియోజకవర్గం అభివ ృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రెటరీ నాయక్ ను కలిసిన జగదీశ్వరి విజయ్ దంపతులు.



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 13.**
రాష్ట్రగిరిజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ ను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ సంఘం కార్యదర్శివిజయ్ నాయక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోలవరం నియోజకవర్గంలోని కోట రామచంద్రపురం లో ఉన్న ఐటీడీఏ కార్యాలయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ శనివారం సందర్శించారు. విషయం తెలుసుకున్న జగదీశ్వరి విజయ్ దంపతులు నాయక్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. ఐటీడీఏ పనితీరు ప్రభుత్వం ద్వారా గిరిజనులకు అందుతున్న సంక్షేమ, అభివ ృద్ధి ఫలాల తీరు, గిరిజన సమస్యలను వంటి వాటిపై చర్చించినట్లు జగదీశ్వరి తెలిపారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్‌అథారిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోటలో శు క్రవారం జరిగిన పరుగు పోటీలలో పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రత్యూష విజయం సాధించి స్వర? పథకం కైవసం చేసుకుంది. ఈ సందరరేగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి పోటీల్లో విజయం సాధించిన ప్రత్యూషను శనివారంఘనంగా సన్మానించారు. అంతేకాక క్రీడ వస్తువులు, వివిధ రకాల పుస్తకాలు బహుమతిగా అందజేశారు. సందరరేగా జగదీశ్వరి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యూష జిల్లా స్థాయి టుకే రన్ పోటీల్లో పాల్గొని స్వర? పథకాన్ని సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. అంతేగాక ఆ పోటీల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రత్యూష వంటి వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పాల్గొంటూ తమ సత్తా చాటిన ఎందరో ఈరోజు క్రీడల ద్వారా ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం రైతు ఉంటుందన్నారు. ఆ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు క్రీడలు పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టి సంక్షేమ సంఘం కార్యదర్శి విజయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని విస్మరించి ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

★ బిసివై పార్టీ నేత అత్తిలి రాజు విమర్శ



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, డిసెంబర్ 13:**రాష్ట్ర అభివ ృద్ధిని విస్మరించి ప్రతిరోజు ప్రకటనల పేరుతో ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని, బిసివై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు విమర్శించారు.

గోదావరి పుష్కరాలు జరగనున్న రాజమండ్రి నగరంపై ముఖ్యమంత్రి కి చిన్న చూపు చూస్తున్నారని అత్తిలి రాజు విమర్శించారు.

రాష్ట్ర అభివ ృద్ధి పేరుతో హామీల మోత మోగించిన కూటమి ప్రభుత్వం,అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలకే పరిమితమై యిందని, చేతల్లో మాత్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. త్వరలో జరగబోవు గోదావరి పుష్కరాలకు ముహూర్తాలు పెట్టడం తప్ప, అవసరమైన పనులకు ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. సుమారు ఏడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనాలు ఉన్న నేపథ్యంలో ఇంతవరకు ఎలాంటి కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. గతంలో కూడా చంద్రబాబు హయాంలోనే పుష్కరాలు వచ్చాయని అప్పుడు కూడా పుష్కర పనులు నాణ్యత లేకుండా జరిగాయని కోట్ల రూపాయల ప్రజాధనం వ ృధా అయ్యిందని గుర్తు చేశారు. 20 27 పుష్కరాలు కూడా చంద్రబాబు ప్రభుత్వం అదే విధమైన నిర్లక్ష్యాన్ని వహిస్తుందని విమర్శించారు.

రాజమండ్రి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి చిన్న చూపేనని, ఉభయగోదావరి ప్రజలను రాజకీయంగా ఉపయోగించుకుని, అవసరం తీరగానే విస్మరించే ధోరణి చంద్రబాబు నాయుడుదని ప్రజలకు తెలుసనన్నారు. రాష్ట్రం పెట్టుబడుల కోసం, అభివ ృద్ధి కోసం, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నానని ప్రకటనలు మీద, ప్రకటనలు చేస్తున్నారని ఒక్క రూపాయి నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు.

ముఖ్యమంత్రి, మంత్రులు సమావేశాల మీద సమావేశాలు జరుపుకోవడం మినహా రాష్ట్ర అభివ ృద్ధిపై ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకున్న పనితీరు కనిపించడం లేదని, కానీ ప్రజలకు కనిపించేది మోసమే కనిపిస్తుందని విమర్శ కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నది సుపరిపాలన కాదని, ప్రజల ఓపికను పరీక్షించే రాజకీయ నాటకమన్నారు.

అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాల పూర్తవుతుందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్ర లేచి, రాష్ట్రానికి, గోదావరి పుష్కరాలు జరిగే రాజమండ్రి ప్రజలకు వాస్తవ అభివ ృద్ధి దిశగా గట్టి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన రాజకీయ గుణపాఠం చెబుతారన్నారు.

## జాలిపూడిలో తాగునీటి పైపుల మరమ్మతు పనులు



**ఏలూరు డిసెంబర్ 13 పెన్‌పవర్ :**ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో తాగునీటిని సరఫరా పైపులైన్లు పగిలిపోయి తాగు నీరు వ ృధాగా పోతోంది.నీరు ప్రజలకు అందక పోవడం గ్రామంలోని పలు కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.గత ప్రభుత్వ హాయాంలో తాగునీటి పైపు లైన్లు ఎటు వంటి మరమ్మతులకు నోచుకోక పోవడంతో గ్రామంలో 18 ప్రాంతాల్లో పైపులకు రంధ్రాలు పడి తాగు నీరు వ ృధాగా పోతున్న కారణంగా ఈ గొట్టాల్లో లీకేజీ వల్ల గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే ఈ లోపాలను సరిదిద్దాలని గ్రామ ప్రజలు ఫిర్యాదుల మేరకు పంచాయితీ ఉప సర్పంచ్ దాసరి నరసింహారావు(బుజ్జిబాబు) తాగునీటి సరఫరా పైపులకు మరమ్మతు పనులు చేపట్టారు.ఈ గొట్టాల్లో లీకేజీ వల్ల కలుషిత తాగునీరు ఇళ్లకు చేరకుండా వారం రోజులుగా గ్రామంలోని తాగునీటి సరఫరా పైపు లైన్ల మరమ్మతు పనులు గత వారం రోజులుగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జాలిపూడి అభివ ృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని చైర్మన్ శ్రీ నివాస్ కమీషనర్ కు వినతి




**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 13:**రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డు అభివ ృద్ధికి అభివ ృద్ధి కి నిధులు మంజూరు చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టూరి శ్రీ నివాస్ మార్కెటింగ్ కమీషనర్ విజయ సునీత కు వినతి పత్రాన్ని అందచేసారు. విశాఖపట్నంలో జరిగిన విశాఖ రీజియన్ లో మార్కెట్ కమిటీ చైర్మన్లతో అవగాహన సదస్సు లో చైర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయ సునీత ఐఏఎస్ కలిసి ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చేయవలసిన ముఖ్యమైన అభివ ృధి పనులు కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. చైర్మన్ శ్రీ నివాస్ తో పాటు కార్యదర్శి ఐ రమేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో స్క్రబ్ టైఫస్‌పై లేదు అపోహాలు ఆ భయందోళన వద్దు

★ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:**జిల్లాలో స్క్రబ్ టైఫస్ లేదని , ఆ వ్యాధి పై ప్రజల్లో అపోహలు, అనవసర భయాందోళనలు వద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా. కె. వెంకటేశ్వర రావు తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో, కొన్ని పత్రికల్లో ప్రచురితం అవుతున్న వార్తలు నేపథ్యంలో ప్రజలకి అవగాహన కల్పించడం కోసం పలు వివరాలు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు మూడు (3) స్క్రబ్ టైఫస్ కేసులు మాత్రమే గుర్తించామని , అవి కూడా సాధారణ ఆరోగ్య పరీక్షలలో భాగంగా నిర్ధారణ అయినవేనని డా. కె. వెంకటేశ్వర రావు తెలియ చేశారు. జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాప్తి పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు.

స్క్రబ్ టైఫస్ అంటూ వ్యాధి కాదని, ఇది జూనోటిక్ వ్యాధి అని ,ప్రధానంగా పొదలు, గడ్డి ప్రాంతాల్లో నివసించే నల్లి లార్వా (చిగ్గర్ మైట్స్) కాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుందని తెలిపారు. సాధారణ స్పర్శ, దగ్గు, తుమ్ము, మాట్లాడటం ద్వారా ఈ వ్యాధి వ్యాపించదని డా. కె. వెంకటేశ్వర రావు వివరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పలు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నయాన్నారు. పంచాయతీ గ్రామాలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, ఘన , సేంద్రియ వ్యర్థాల సక్రమ నిర్వహణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ పొలాలు, పొదలు, గడ్డి ప్రాంతాల్లో బుష్ క్లియరెన్స్, ఫీల్డ్ శానిటేషన్ చర్యలు చేపట్టి ఎలుకల నివాస ప్రాంతాల నిర్మూలన జరుగుతోందని, పశువుల షెడ్లు, గోదాముల్లో పరిశుభ్రతతో పాటు ఎలుకల నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నట్లు డా. కె. వెంకటేశ్వర రావు తెలియ చేశారు.

గుర్తించబడిన మూడు స్క్రబ్ టైఫస్ కేసులూ ప్రస్తుతం స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఉన్నాయని, సకాలంలో చికిత్స అందడంతో వారు వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు. స్క్రబ్ టైఫస్‌ను తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులభమై పూర్తిగా నయం అవుతుందన్నారు.

ప్రజలు అనవసరంగా భయపడకుండా, ఐదు రోజులకు మించి జ్వరం కొనసాగితే లేదా శరీర నొప్పులు, తలనొప్పి, చర్మంపై నల్లటి మచ్చలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , లేదా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో పరిస్థితిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు వదంతులు నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని జిల్లా



వైద్య ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## వీరమ్మకుంటలో వ్యాధులు సోకిన శునకాలు స్వైర విహారం



**ఏలూరు డిసెంబర్ 13 పెన్ పవర్ :** పెదపాడు మండలం వీరమ్మకుంట గ్రామంలో శునకాలు స్వైర విహారం చేస్తూ ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నాయి. గ్రామంలోని వీధి శునకాలను గుర్తించి వాటిని ప్రత్యేక షెల్టర్‌లలో ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.అదే విధంగా గ్రామంలో సంరక్షణా కేంద్రాన్ని,శునకాల నియంత్రణా కమిటీని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.గ్రామంలో శునకాలు విచ్చలవిడిగా గుంపులు,గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయని,వీటి కట్టడికి గ్రామ పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని, కమిటీల ఏర్పాటుకు పంచాయితీ పాలక వర్గం కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## గెద్దనాపల్లి అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఇనకోటి గంగాధర్.

★ నెలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు రూ.5 వేలు ఆర్థిక సాయం.

**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 13:**కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామానికి చెందిన చక్రాంతి అమ్మిరాజు తాటాకిల్లు అగ్ని ప్రమాదం సంబవించి సర్వం కోల్పోయారు.బాధిత కుటుంబాన్ని గెద్దనాపల్లి ఉమర్ ఆలీషా విద్యా సంస్థల చైర్మన్,ప్రత్తిపాడు అఖిల్ విద్యా సంస్థల అధినేత,గెద్దనాపల్లి గ్రామ పంచాయితీ సభ్యుడు ఇనకోటి గంగాధర్ పరామర్శించి వివరాలు అడిగి తెలిసుకున్నారు.ఈ సందర్భంగా ఇనకోటి గంగాధర్ అమ్మిరాజు కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం,రేషన్,కూరగాయలతో పాటు రూ.5000 ఆర్థిక సహాయం చేసి అమ్మిరాజు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో



గెద్దనాపల్లి జనసేన పార్టీ నాయకులు ఆకుల నవీన్,ఆకుల సురేంద్ర,నిమ్మల శ్రీను,గౌతు విజయ్, పిట్టల అభి తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం డివిజన్ నందు గోదావరి క్రీడా ఉత్సవాలు.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 13.**తాడేపల్లిగూడెం డివిజన్ నందు గోదావరి క్రీడా ఉత్సవాలు -2025 లను శశి ఇంజినీరింగ్ కాలేజ్, తాడేపల్లిగూడెం నందు శనివారం ఉదయం కార్యక్రమము సుమారు 23 డిపార్టుమెంటు లకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులు, 9 ఆటలకు సంబంధించి అన్ లైన్ నందు సుమారు 600 మంది నమోదు చేసుకొనగా, క్రీడలు ఆడు నిమిత్తం సుమారు 450 మంది ప్రభుత్వ ఉద్యోగులు హాజరు అయినారు. అందు క్రికెట్ నకు 9 డిపార్ట్మెంట్ ల నుండి 9 టీం లను, వాలీ బాల్ నకు 5 డిపార్ట్మెంట్ ల నుండి 5 టీం లను, కేరం నకు 5 డిపార్ట్మెంట్ ల నుండి 8 మహిళ టీం లు మరియు 5 పురుషుల టీం లు , పరుగు పందేమల నుండి 4 మహిళ టీం లు మరియు 6 పురుషుల టీం లు , షార్ట్ పుట్ నకు 7 మహిళ టీం లు మరియు 7 పురుషుల టీం లు, చెస్ నకు 3 మహిళ టీం లు మరియు 9 పురుషుల టీం లు, త్రోబల్ నకు ఒక టీం %డ% టెన్ని కాయిట్ 6 గురు, బ్యాట్మింటన్ నకు 7 మహిళ టీం లు మరియు 14 పురుషుల టీం లు పశ్చిమ గోదావరి జిల్లా నందు ఆడుటకు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 1469 కేసులు రాజి...

11వ అదనపు జిల్లా జడ్జి సికిందర్ భాషా

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 13.**కూర్చొని మాట్లాడుకుంటే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని 11వ అదరపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా సూచించారు.శనివారం తాడేపల్లిగూడెం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతముగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలతో లో సివిల్ కేసులు 23, క్రిమినల్ కేసులు 220, ప్రీ లిటిగేషన్ కేసులు 36, బెంచ్ కోర్ట్ కేసులు 1190 మొత్తం 1469 కేసులు రాజీ అయినట్లు వాటి విలువ రూ. 144,43,104 ఉంటుందన్నారు. 2025 సంవత్సరములు జరిగిన నాలుగు లోక్ అదాలత్ల లో 33 51 కేసులు రాజీ అయ్యాయన్నారు. ఐదు బెంచులుగా నిర్వహించిన ఈ లోక్ అదాలత్ లో 11 అదనపు జిల్లా జడ్జి సికిందర్ భాషా, సీనియర్ సివిల్ జడ్జి కే. మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ సూర్యకిరణ శ్రీ, ఒకటవదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. లలితాదేవి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఇ. అన్నామణి



జుడిషియల్ మెంబర్స్ గాను, అడ్వకేట్ మెంబర్స్ గా సిరిగినీడి విజయ్ క ృష?, రవీంద్ర కుమార్,వి. ధనలక్ష్మి, కే. మహాలక్ష్మి,కే.మణిరాజు వ్యవహరించారు. అనంతరం కోర్టు ఆవరణలో కక్షిదారులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిగినీడి విజయక ృష? భోజన ఏర్పాట్లు చేశారు.

## జగ్గంపేట సొసైటీలో ఎరువుల గోడౌన్ ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:** జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గొడౌన్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ జగ్గంపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు. జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు యూరియా, ఎరువులు పంపిణీలో పారదర్శకత, క్రమబద్ధీకరణను తీసుకువచ్చే విధంగా ఈ యూరియా కార్డులు పంపిణీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ఈ యూరియా కార్డు అందించి ఒక్కో ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలను పరిగణనలోకి తీసుకుని మితిమీరి వినియోగించవద్దని ఆయన రైతులకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా వీఏఏల ద్వారా ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో యూరియా గోడౌన్ ఏర్పాటు చేసి యూరియా 450 బస్తాలు, డి ఏ పి 200 బస్తాలు,2020, రకం 200 బస్తాలు అందుబాటులో ఉంచామని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అనడానికి ఇవే నిదర్శనాలని రైతులను అన్ని విధాల ఆదుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి,పాండ్రంగి రాంబాబు,ముసిరెడ్డి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి జి శ్రీనివాస్, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, సొసైటీ సీఈవో పాఠం శెట్టి అప్పలరాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సొసైటీ త్రి మెన్ కమిటీ సభ్యులు నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్, పీలా మహేష్, రాయి సాయి, వ్యవసాయ శాఖ అధికారులు ఎస్ నరసింహ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు



**రాజమహేంద్రవరం రూరల్ ,పెన్ పవర్, డిసెంబర్ 13:** రాజవోలు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గతనెల 21,22,23 క ృష? జిల్లా నూజివీడు లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలోను పాల్గొన్నారు. చిత్తూరులో 24,25,26 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాస్కెట్ బాల్ పోటీలకు హాజరయ్యారు. క ృషా? జిల్లా విజయవాడ లో 26,27,28లో జరిగిన అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలలో 5 గురు రాష్ట్రస్థాయి కీ ఎంపిక అయ్యారు. వి. నళిని ఎన్ ఉమా ఎం చాందిని కె స్నేహ సుగంధ పోటీలలో గెలుపొందిన సందర్భంలో భాగంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డా. రవి రామ్ కిరణ్ గోరంట్ల కలవడం జరిగింది. విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మరెన్నో విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని అభినందనలు తెలియజేసారు.

# సప్తశక్తి సంగం పేరున మాత ృమూర్తుల సమ్మేళనం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 13.**భారతీయ విద్యా కేంద్రం వారి డి ఆర్ గోయెంకాస్ బి వి కె స్కూల్ తాడేపల్లిగూడెం లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ వంద సంవత్సరములు పూర్తి చేసుకున్న సంధర్భముగా శనివారం 13.12.25 నాడు సప్తశక్తి సంగం పేరున మాత ృమూర్తుల సమ్మేళనం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి శాంతి మంత్రం తో పూర్తి అయినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి ప్రధాన వక్తలుగా, మానవతా స్వఛ్ఛంద సేవా సంస్థ చైర్మన్ శ్రీమతి పి. సింధు, సామాజిక సమరసతా వేదిక అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. శ్రీలీల హాజరైనారు. ఈ కార్యక్రమంలో విశిష్ట మహిళా సన్మాన విభాగంలో శ్రీమతి మండా పద్మ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ప్రభోధన మరియు పర్యావరణానికి సంబంధించిన భారతీయ ద ృష్టి మరియు భారతదేశ ఉన్నతిలో మహిళ పాత్ర అను అంశములపై మాట్లాడినారు. డి ఆర్ గోయెంకాస్ బి వి కె స్కూల్ ప్రధానాచార్య శ్రీమతి డి. జయలక్ష్మి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యాక్రమంలో 90 మందికి పైగా మాత ృమూర్తులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 13 :** హనుమాన్ చాలీసా పారాయణంతో ప్రతీ గ ృహం శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లుతుందని భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షుడు, సనాతన ధర్మ గీత ప్రచారకులు మల్లిఖార్జునస్వామి అన్నారు. మండల పరిధిలోని సిరివాడ గ్రామంలో శనివారం నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామనామస్మరణ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు నేతి వీరభద్రరావు, కార్యదర్శి సత్యకుమార్, గౌరవ సభ్యులు గొర్రెల చిన్నారావు, గంధం రామక ృష?, పోసిన రామక ృష?, పెచ్చెట్టి నూకామణి, ఆలయ కమిటీ సభ్యులు ఇనకొండ విషు? చక్రం, గోపు వెంకటరత్నం గోపు సూర్య చక్రరావు, గోపు వెంకటరమణ, నల్లల వీర్రాజు, పుర్రె ఏసుబాబు, మార్నీడి సత్యానందం, మార్నీడి వెంకటరమణ, గంటా సూర్య చక్రం, ఇనకొండ వీరభద్రం, గండ్రేటి శ్రీనివాస్, పోలవరపు సత్యనారాయణ, గండ్రేటి రాణి, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు - జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు హెచ్చరించారు. జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై టి.రఘునాథరావు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 15 మంది పై కేసులు నమోదు చేసి శనివారం వీరిని పెద్దాపురం కోర్టులో హాజరు పరిచారు. పదిమంది వ్యక్తులకు మూడు రోజులు చొప్పున జైలు శిక్ష విధించగా, ఐదుగురు వ్యక్తులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

## అంగన్వాడి కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ అందించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:** అంగన్వాడి కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మెరుగైన సర్వీసులు అందించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. స్థానిక షాదీ ఖానాలో జగ్గంపేట సిడిపిఓ ఎం.పూరి?మ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్, మానిటరింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా 190 స్మార్ట్ ఫోన్స్ ను అందజేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేలైన సర్వీసులు అందించాలన్నారు. డిజిటలైజేషన్ కోసమే స్మార్ట్ ఫోన్స్ అందజేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, నాండ్ల చిరంజీవి, రాయి సాయి, పీలా మహేష్, బుసాల విషు?, చంద్రశేఖర్, సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్న రేపల్లె ఆర్డీవో దంపతులు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 13:**ర్యాలి గ్రామంలోని వేంచేసి యున్న అతి ప్రధానమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని శనివారం రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందఠరేగా ఆలయ పండితులు ఖండవల్లి శేషాచార్యులు వారికి ఘన స్వాగతం పలికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్త మండలి సభ్యులు ఈఓ బి. వెంకట రమణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని ఆర్డీవో దంపతులకు బహూకరించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సాగింది.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 13 :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 32 కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగినట్లు నవోదయా విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి తెలిపారు. ఈ పరీక్ష కోసం 6034 మంది హాజరుకాగా, 1106 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. అన్ని కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు.



## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 13 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 14 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1, 42,290, అన్నదాన విరాళాల ద్వారా రూ. 67,143, కేశ ఖండన ద్వారా రూ. 5,329 తులాభారం ద్వారా రూ. 300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 19,635, మొత్తం రూ. 2,34,688 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వామివారిని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆయన తనయుడు నిమ్మకాయల రంగనాథ్, తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై అవగాహన

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో అగ్నిప్రమాదాలు నివారణ చర్యలపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన అగ్నిమాపక జగ్గంపేట శాఖ ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ ఎఫ్ చంద్ర శేఖర్ విద్యార్థులకు పలు అంశాలపై వివరించారు. ఈ సందఠరేగా శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, విపత్తుల సమయంలో తీసుకునే జాగ్రత్తలు తెలిపారు. లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్, కార్బన్ డయాక్సైడ్ సిలెండర్ వినియోగం, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101,100,108 అత్యవసర నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. అగ్ని మాపక శాఖ వాహనం ద్వారా మంటలను ఆర్పే విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది పి.శ్రీనివాసరావు, ఎన్.సత్యనారాయణ, శ్రీ ప్రజ్ఞ డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జి కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా టిడిపి అధ్యక్షునిగా బొడ్డు వెంకటరమణ చౌదరి..



- జిల్లా ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్..
- త్వరలో ప్రకటించనున్న తెలుగుదేశం పార్టీ అధిష్టానం..

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 13:** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ త్వరలో ఆమోదముద్ర వేసి వెల్లడించే అవకాశం ఉందని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వర్గీయులు వెల్లడించారు. పార్టీలో ఉన్న కొంతమంది నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరి రాకతో తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీలో ఉన్న నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 13.**డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ గా పనిచేస్తున్న డాక్టర్ కట్టుపల్లి ధనుంజయరావు ను
వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకరిపతిగా బాధ్యతలు చేపట్టారు. బాధలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకం నమ్మకంతో ఉంచి ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకరిపతిగా తాత్కాలిక ప్రతిపదలను నిర్మించినందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చినాయుడు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం వైస్ ఛాన్సలర్ డాక్టర్ %ఖ%. ధనుంజయరావు కు రిజిష్టర్, డిన్స్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## అడ్డతీగల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...



**అడ్డతీగల,పెన్ పవర్,డిసెంబర్ 13 :** అడ్డతీగల మండలం దాకోడు పంచాయితీ లో పంచాయతీ కార్యాలయ భవనానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి శనివారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ నూతనభవనం సుమారు 32 లక్షల రూపాయలు అంచనా తో రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి గ్రామస్తులు బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వినతి పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. గ్రామస్తులు ముఖ్యంగా అడ్డతీగల మండలం డి. రామవరం జంక్షన్ నుండి బంధమా ముళ్ళు వరకు రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శిరీష దేవి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అతి తొందరలోనే గ్రామానికి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గ్రామస్తులను గ్రామంలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్డతీగల మండలం బందమామలు గ్రామంలో 17.41 లక్షల రూపాయలు తో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శంకుస్థాపన చేశారు. మారుమూల ప్రాంతం కావడంతో అడ్డతీగల సిఐ బి. నరసింహమూర్తి తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే వంతల. రాజేశ్వరి, మాజీ ఎంపీపీ అన్నం. సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్త. వెంకటరమణారెడ్డి, బీర. బాలయోగి, డాక్టర్ దుప్పటి. అభినందన, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి, జనసేన పార్టీ నాయకులు తాటికొండ. రాజేంద్ర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం...



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్13:** మండల న్యాయ సేవాధికార కమిటీ అడ్డతీగల లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.జాతీయ లోక్ అదాలత్ లో 54 క్రిమినల్ కేసులను మరియు 4 బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేసినారు.దీనిలో భాగంగా 796001/- అక్షరాల ఏడు లక్షల తొంబై ఆరువేల ఒక రూపాయి నగదు రాజీ మార్గం ద్వారా పరిష్కారించినారు అని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ మరియు జె.ఎఫ్. సి మేజిస్ట్రేట్ ఎం.మురళి గంగాధర రావు తెలిపారు. ఈ బెంచ్ మెంబెర్స్ గా అడ్వకేట్లు కె.వి.ఎన్ రమణమూర్తి, డి. శ్రీధర్, జి.గంగాధర్ పాల్గొన్నారు.

## బదిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 13:**మండలంలోని తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ స్థాపితం నుండి పార్టీలో కష్టపడి పార్టీకి విధేయుడు అయిన బదిరెడ్డి రామచంద్రం ఇటీవల మ ృతి చెందారు. ఈ వార్త తెలుసుకొని, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ఆయన వెంట తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు), నామా నరేంద్ర కుమార్, తిరుమలశెట్టి సత్యనారాయణ, వీరిశెట్టి రాంబాబు, చింతపల్లి బుజ్జియ్య, చెన్నా సత్యనారాయణ, బ్రమ్మిదల భీమరాజు, యండపల్లి శేఖర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కూచింపూడి లో పేకాట శిభిరంపై పోలీసుల దాడి పెదవేగి సి.ఐ సిహెచ్ రాజశేఖర్



**ఏలూరు డిసెంబర్ 13 పెన్‌పవర్ :** పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో పేకాట శిభిరంపై దాడి చేససైఇ పేకాడుతున్న 7గురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 32వేలు నగదు స్వాధీనం చేసుకుని వారిపైపోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేదవేగి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా పెదవేగి యస్ ఐ హరిగోపాల్ మాట్లాడుతూ అసాంఘతిక కార్యకలాపాలు నివారణకోరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘావ్యవస్థను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.పేకాట,కోడి పందాలుప్రజల జీవితాలపై దుష్పలీతాలు కలిగిస్తాయని,మద్యం అక్రమ రవాణా వంటి కార్యాకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఎవరు ఈ తరహా విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్‌ను నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారి సమాచారాన్ని డయల్ 112కు గాని,దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని,సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# కాకినాడ న్యాయవాదికి కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ బాధ్యతలు



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 13:**కాకినాడకు చెందిన ఏపీ హైకోర్టు న్యాయవాది కోన ఎన్.డి.వి. రమణరావును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రమణ రావు తన న్యాయ ప్రస్థానాన్ని కాకినాడ కోర్టులో ప్రారంభించి, అనంతరం రాష్ట్ర హైకోర్టులో గత 15 సంవత్సరాలకు పైగా న్యాయవ ృత్తిలోకొనసాగుతున్నారు.కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 60 శాఖల కేసుల్లో ఏపీ హైకోర్టులో కేంద్రం తరపున వాదనలు వినిపించనున్నట్లు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వానికి న్యాయం జరిగేలా,అలాగే పేదలకు సముచిత న్యాయం అందేలా అంకితభావంతో పని చేస్తానని పేర్కొన్నారు.నూతనంగా నియమితులైన రమణరావును కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాము శ్రీనివాసరావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు కే. రాజేశ్వర రావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి. ప ృథ్వీరాజు,సీనియర్ న్యాయ వాదులు వేపకాయల రామక ృష?, ప్రసన్నకుమార్,పిల్లి శ్రీనివాస గౌడ్, జె.వి. రమణ, సయ్యద్ సాలార్ తదితరులు హ ృదయపూర్వకంగా అభినందించారు.

# 2002-2005 ఓటర్ల వివరాల సరిపోల్చే ప్రక్రియను వేగవంతం చేయాలి

## బూత్ లెవెల్ అధికారులకు ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశాలు

**కాకినాడ ,పెన్ పవర్, డిసెంబర్ 14:**2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల వివరాలను 2005 సంవత్సరపు డేటాతో సరిపోల్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్య నారాయణ బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్వోలు) ఆదేశించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ విధానం ద్వారా ఓటర్ల వివరాల సరిపోల్చే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో భాగంగా శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను శనివారం నగరంలోని అన్నదాన సమాజంలో ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు విధులు ఎలా నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సరిపోల్చాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తమ ద ృష్టికి తీసుకురావాలని బిఎల్వోలకు తెలిపారు.స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ విధానం ద్వారా ముందస్తు ఏర్పాట్లకు మంచి అవకాశం లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల డేటాను పూర్తిస్థాయిలో సరిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇదే సందరరేలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, ఈఆర్ఓ కేటి సుధాకర్ నగరంలోని శ్రీరామ్‌నగర్, వెంకట్‌నగర్, గాంధీనగర్, జగన్నాథ పురం, అలాగే డైరీ ఫారం సెంటర్‌లోని రాజు గ ృహకల్ప సముదాయంలో ఉన్న పోలింగ్ బూత్‌లను సందర్శించారు. డోర్ టు డోర్ సర్వే ప్రక్రియను పరిశీలించి బిఎల్వోలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గోవిందు, బూత్ లెవెల్ అధికారులు (బిఎల్వోలు) తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో సీతారామ కళ్యాణ గానామృతం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 13:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామిఆలయం స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ కళ్యాణ గానామ ృతం కార్యక్రమం నిర్వహించబడింది.

దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన శ్రీ రాధేశ్యామ్ భజన సమాజం వారు, శ్రీనివాసు గురువు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచేలా ఆలపించారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి క ృపకు పాత్రులయ్యారు.కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ అధికారులు శ్రీనివాస్, పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బిహెచ్ వెంకటరమణమూర్తి, మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుండతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# శ్రీనివాసరావు మాస్టారు అకాల మృతి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కొయ్య శ్రీనివాస్ (47)మ ృతి ఉపాధ్యాయ సంఘాలకు తీరంలోటని పలువురు కొనియాడారు. దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఇటీవల హ ృద్రోగానికి గురి అయ్యారు. హైదరాబాదులోని ఒక ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. గుండె మార్పిడి శస్త్ర చికిత్స నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అయితే ఆపరేషన్ అనంతరం బాధితున్ని వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. శ్రీనివాస్ వైద్యం పొందుతూ శుక్రవారం మ ృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని కుటుంబీకులు స్వగ్రామం తీసుకురాగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీనివాస్ మ ృతిచెందాడన్న విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో వేళ్ళ చింతల గూడెం గ్రామం చేరుకున్నారు. ఆయన మ ృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఈ సందరరేగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గతంలో అయిన గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైతం పని చేశారు. జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సొంతం చేసుకోవడంతో పాటు స్టేట్ రీఛార్జ్ పర్సన్ గా సైతం పని చేశారు.

# ఉచ్చిలి గ్రామ శివారులో కోడిపందాలపై దాడి - 10 మంది అరెస్ట్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 13:** ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామ శివారులో కోడి పందేలు నిర్వహిస్తున్నారని విశ్వసనీయత సమాచారంతో శుక్రవారం మధ్యాహ్నం రావులపాలెం రూరల్ సీఐ హెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం స్టేషన్ ఎస్సై ఎస్. రాము సిబ్బంది కలిసి ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామ శివారులోని ఏటుగట్టు దిగువన కోడిపందాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై దాడి చేయగా.

ఈ దాడిలో కోడిపందాలకు పాల్పడుతున్న 10 మందిని పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి .6,000 రూ నగదు 40 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తెలిపారు.

# నవ జనార్ధన స్వామి ఆలయానికి పోటేత్తిన భక్తులు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 13:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామిని శనివారం హైదరాబాద్ ,విశాఖపట్నం ,కాకినాడ, రాజమండ్రి చెందిన భక్తులు దర్శించుకున్నారు. మార్గశిర మాస పర్వదిన సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన వారిని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓ బి నరేంద్ర కుమార్ ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, దిభాష్యం సత్య లక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, ధారా దుర్గ భవాని, కట్ట శ్రీనివాస్, కొప్పాడి జై బాబు, సబ్బవరపు రావమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించాలి.

కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 13:** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించడమే కాకుండా,సమన్వయంతో కలిసి పనిచేయాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు. శనివారం కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ బావిశెట్టి హరిక ృష? అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోట రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతిని వివరించారు. ఈ సందరరేగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లోని సమస్యలను అధికారులు ద ృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులకు సహకరించడమే కాకుండా, త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందించడమే కాకుండా, గ్రామాల అభివ ృద్ధికి కలసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో 67,400 మిగులు బడ్జెట్ తో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తోట గాంధీ, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, తహసీల్దార్,జె. చిరంజీవి,పి ఆర్, డి ఇ, వై ఉమాశంకర్,ఎంఇఓ,టి జోషఫ్,సిడిపిఓ, ఎంపూరి?మ, ఎపిఓ, నాయుడు, ఎపిఎం, శరకణం వేదకుమారి, ఈఓ.పి.ఆర్.డి,సత్యప్రసాద్, మండల ఎంపిటిసిల సమైక్య అధ్యక్షుడు అల్లు శివరామక ృష?,శ ృంగరాయునిపాలెం, ఎస్ తిమ్మాపురం సర్పంచులు పట్టు చంటిబాబు,మందేటి వీరలక్ష్మి, ఎంపిటిసిలు బండారు ప్రసాద్, గరగా గోవిందు, సాదే కుమారి,పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బి.జె.పి.ఓ.బి.సి.జిల్లాఅధ్యక్షులుగా ఐ.వి.వి.ప్రసాద్,



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.13** బి.జె.పి.రాష్ట్రఅధ్యక్షులు పివి.ఎన్.మాదవ బి.జె.పి. ఓ.బి.సి.రాష్ట్రఅధ్యక్షులువంగర గోపీ శ్రీనివాసరావు, బి.జె.పి.జిల్లాఅధ్యక్షులు మఠంశాంతకుమారి,మైనారిటీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పెనుపాకరవి,ఆదేశాలమేరకు బి.జె.పి.ఓ.బి.సి.న్నైర్భాజిల్లా అధ్యక్షులుగా ఐ.వి.వి. ప్రసాద్, నునియమించడం జరిగింది.కూనవరం బి.జె.పి. పార్టీ మండలఅధ్యక్షులు కరకపవన్,కుమార్,బి.జె.పి.పార్టీ సీనియర్,నాయకులు నోములరామారావు,జిల్లాకార్య దర్శి,బొర్రా కామేశ్వరి,బి.జె.పి.పార్టీమండలకమిటీ ఆద్వర్యంలోశనివారం బి.జె.పి.ఓ.బి.సి.జిల్లా అధ్యక్షులు ఐ.వి.వి.ప్రసాద్, నుశాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బి.జె.పి.సీనియర్,నాయకులు నోముల రామారావుమాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తలను బి.జె.పిపార్టీ అధిష్టానంగుర్తిస్తుదని,కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్, సీనియర్,నాయకులు నోములరామారావు జిల్లాకార్యదర్శి బొర్రా కామేశ్వరి, మడకంచంద్రయ్య,గోళ్ళ ప్రవీణ్, గేదెశ్రీను, ఐ.వెంకన్న, సోడివెంకటేశ్వర్లు,బి.జె.పి. మండలకమిటీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# సమాజ సేవ లో జన సైనికులకు ఆదర్శం పవన్. సువర రాజు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.**

మనిషి ఏ స్థాయిలో ఉన్న మానవత్వంతో ఉంటూ సాటి వారికి సహాయ పడాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర రాజు అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం పుల్లలపాడు గ్రామానికి చెందిన జనసైనికులు ఆరేపల్లి సోమరాజు విద్యుత్ షాక్ తో ఇటీవల మ ృతి చెందారు. సోమరాజుకు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. భర్త మ ృతితో ఆ కుటుంబం వీధిన పడ్డట్టయింది. విషయం తెలుసుకున్న జన సైనికులు గతంలో కుటుంబీకులను కలిసి పరామర్శించి ఓదార్చారు. శనివారం సాయంత్రం ఆ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు దగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మ ృతిని ఇంటికి వెళ్లారు. జన సైనికులు సేకరించిన 15 వేల రూపాయల నగదు, రెండు బస్తాలు బియ్యం, నూనె వంటివి సువర రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందరరేగా సువర రాజు మాట్లాడుతూ ఆపదలు రావడం మానవ సహజమని అయితే కొందరి ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. అటువంటి వారికి మానవత్వంతో సాటివారు సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అటువంటి సహ ృదయుడని ఆయన లక్షణాలను పునికి పుచ్చుకున్న నియోజకవర్గం జనసైనికులు ఆయన బాటలోనే పయనిస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ తమ దాత ృత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. జన సైనికులకు ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసె శివక ృష?, వీర మహిళ తలారి సౌజన్య, ఐటీ కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, నల్లజర్ల మండల ఉపాధ్యక్షులు పెనుమాక కిషోర్, కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, ఆయా గ్రామాల జనసేన పార్టీ అధ్యక్షులు గుండా బత్తుల వరుణ్ కుమార్, తాడి నాగరాజు, రాస మల్ల నాగరాజు, దగాని రాంబాబు, నాయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి జనసైనికులు చొరవ చూపాలి

- వెలమ కార్పోరేషన్ డైరక్టర్ సూర్యచంద్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 13)** :ప్రజాసమస్యలపై జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్, వెలమ కార్పోరేషన్ డైరక్టర్ రాజాన సూర్యచంద్ర అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, వైస్ ఎంపిపి ఇన్నం రమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, యర్రంశెట్టి పాపారావు, వెంకటేశ్వరస్వామి ఆలయ డైరెక్టర్ వాసు, వర్రె నరసింహం, మాకవరపాలెం యూత్ అధ్యక్షులు ఎస్.ఎస్.కుమార్, పరవాడ బాబురావు, అబ్బానాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌పై వైసీపీ చౌకబారు రాజకీయాలు - సీఎం చంద్రబాబు హామీ ఉన్నా ప్రజల్లో అలజడి సృష్టించే ప్రయత్నం : కూటమి నాయకుల ఫైర్



**రామచంద్రపురం, డిసెంబర్ 13:**రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యథాతథంగా కొనసాగుతాయని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినప్పటికీ, వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తీవ్రంగా మండిపడ్డారు.శనివారం సాయంత్రం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వాసంశెట్టి సత్యంతో పాటు పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు,కాటే సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొని మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అంశంపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇప్పటికే రెండు సార్లు ముఖ్యమంత్రిని కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నారని తెలిపారు. అయినప్పటికీ వైసీపీ నాయకులు ఉనికి కోసమే ప్రజల్లో అలజడి సృష్టిస్తూ అబద్ధపు ప్రచారానికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మా నాయకుడు చంద్రబాబు మాట తప్పే వ్యక్తి కాదని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని సూచించారు. రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందన్న మాటలను వైసీపీకి ఎవరు చెప్పారో చెప్పాలని సవాల్ విసిరారు. మంత్రి సుభాష్ గత 18 నెలల కాలంలో సుమారు 170 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి చేపట్టారని తెలిపారు.తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.త్వరలో జరిగే ముఖ్యమంత్రి%–%జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత డివిజన్‌కు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడలేని వైసీపీ నాయకులు ఉనికిని కాపాడుకోవడానికి అభూత కల్పన ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రామచంద్రపురం డివిజన్ తరలితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే పెద్ద ఎత్తున టిడిపిలో చేరుతున్న విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు.పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ మాట్లాడుతూ, జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీనే కాదా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితికి పూర్తిగా వైసీపీదే కారణమని, రాజకీయ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ,వైసీపీ అసత్య ప్రచారం మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాటే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం, మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు.ఈ సమావేశంలో కూటమి పార్టీ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, శివాలయం చైర్మన్ గణేష్ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గడి గోవిందు, చిల్లి నాగేశ్వరరావు, దొమ్మలపాటి విజయలక్ష్మి, ఏసుదాసు, మురళి,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో గీత అధ్యాయంపై వ్యాస రచన పోటీలు.



**ఆలమూరు,పెన్ పవర్, డిసెంబర్ 13:**జిల్లా స్థాయిలో అమలాపురంలో జరిగిన భగవద్గీత అధ్యాయం పై వ్యాచరచన పోటీలు శనివారం నిర్వహించిన మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి సిహెచ్.మనస్విని ద్వితీయ స్థానం సాధించి బహుమతి గెలుచుకుందని కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలలో జిల్లా స్థాయిలో సుమారు 30 స్కూల్స్ నుంచి విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలకు హాజరయ్యారన్నారు. విజేతలకు నిర్వాహక సంస్థ ప్రముఖులు తదితరులు విజేతలను అభినందించి, బహుమతులను అందజేసినట్లు తెలిపారు.

## డాక్టర్ అడ్డాల సేవలు సమాజానికి ఆదర్శప్రాయం - డా. చిట్ల కిరణ్



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 13:**27 సంవత్సరాలుగా వైద్యంతో పాటు నిరంతర సామాజిక సేవలందిస్తున్న డాక్టర్ అడ్డాల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని కాకినాడ ఐఎంఏ శాఖ కార్యదర్శి డా. చిట్ల కిరణ్ కొనియాడారు. శ్రీ సత్య దంత వైద్యశాల 27వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ అడ్డాలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా.చిట్ల కిరణ్ మాట్లాడుతూ,డాక్టర్ అడ్డాల ఒక మంచి వైద్యుడిగా మాత్రమే కాకుండా మానవతా విలువలతో కూడిన వ్యక్తిగా పేరొందారని అన్నారు. ఆయన అందించే వైద్య సేవలు సమాజానికి గొప్ప ఉపకారం చేస్తున్నాయని, అత్యున్నత దంత వైద్య నైపుణ్యం ఆయన సొంతమని ప్రశంసించారు.ప్రతి చికిత్సలోనూ పరిపూర్ణత కనిపిస్తుందని, నొప్పిలేని వైద్య సేవలతో రోగుల ముఖాల్లో ఆత్మవిశ్వాసాన్ని, చిరునవ్వును తిరిగి తీసుకొస్తారని తెలిపారు. ఆధునిక పద్ధతులు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. డాక్టర్ అడ్డాల వేలి కొనల్లో ఉన్న నైపుణ్యం ఎంతో మందికి ఉపశమనం కలిగించిందన్నారు.అలాగే ఆయన కేవలం వైద్యుడిగానే కాకుండా మంచి మనసున్న మనిషని, రోగుల పట్ల అపారమైన దయ, కరుణ కలిగిన మానవతావాదిగా నిలిచారని అన్నారు. ఆర్థిక స్తోమత లేని పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వారి కష్టాల్లో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి నిస్సహాయులకు సహాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడరని ప్రశంసించారు.ప్రతి పేద చిరునవ్వు వెనుక డాక్టర్ అడ్డాల చేసిన సహాయం, ఆయన గొప్ప మనసు దాగి ఉందని, సేవ, నైపుణ్యం, దయ కలిసిన అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతమని డా. చిట్ల కిరణ్ అన్నారు.ఈ కార్యక్ర మంలో కాకినాడ నగరానికి చెందిన పలువురు వైద్యులు పాల్గొని డాక్టర్ అడ్డాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రావులపాలెం సంక్రాంతి సంబరాలు లేకపోవడంపై విమర్శలు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 13:**రావులపాలెంలో ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు జరగకపోవడం వెనుక వైసీపీ హస్తం ఉందని వీక్షకులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగ్గిరెడ్డి పాలనలో నాలుగు సంవత్సరాల పాటు సంక్రాంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయని, అప్పట్లో రావులపాలెం పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగిందని వారు గుర్తు చేస్తున్నారు.

ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావడంతో కొందరు కుంటి సాకులు చెబుతూ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. రాజకీయ కారణాలతో ప్రజల పండుగ ఆనందాన్ని దూరం చేయడం సరికాదని, సంక్రాంతి సంబరాలు మళ్లీ ఘనంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థికి స్నేహితుల సహాయం



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** బాల్యంలో తమతో చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఆనాటిసహసర విద్యార్థులు స్పందించి 62,000 నగదును అందించిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. వివరాలలోకి వెళ్తే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985 బి86 సంవత్సరంలో సుమారు 66 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుకున్నారు. అనంతరం వారంతా ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. 40 సంవత్సరాల తరువాత తమ స్నేహితుల సమాచారం తెలుసుకోగా గోపాలపురం మండలం వేళ్ళ చింతల గూడెం గ్రామానికి చెందిన కౌలూరి బాబురావు అనారోగ్యంతో ఉన్నాడు అన్న విషయం తెలుసుకున్నారు. వెంటనే ఆనాటిబాల్య స్నేహితులు స్పందించి తమ సహచరుల వద్ద సేకరించిన 62 వేల రూపాయల నగదును తమ చిన్ననాటి స్నేహితునికి అందజేశారు. ఇలా చేయడానికి ప్రధాన కారణం పూర్వ విద్యార్థుల సమ్మేళనాలే. గతంలో శాస్త్ర సాంకేతిక రంగాలు అందుబాటులో లేక ఎవరి సమాచారం తెలిసేది కాదు. ప్రస్తుతం అన్ని అందుబాటులో ఉండడంతో కొందరు తమ చిన్ననాటి శ్రేష్టను గుర్తు చేసుకుంటూ చదువుకున్న రోజులను నెమరువేస్తూ పూర్వ విద్యార్థి సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో తమతో పాటు చదువుకున్న వారి వివరాలు ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నారు. వారంతా ఒక గ్రూపుగా ఏర్పడి కష్టసుఖాలను పంచుకుంటున్నారు. అందులో భాగంగా ఎవరికీ ఏ మంచి, చెడు జరిగిన నలుగురికి తెలిసే అవకాశం ఉంది. ఆ సందర్భంలోనే మిగులు వారు స్పందించి మంచి విషయం తెలిసినప్పుడు సంతోషించడం, చెడు విషయం తెలిసినప్పుడు బాధపడడం వంటివి జరుగుతున్నాయి. ఆ సందర్భంలోనే మిగిలిన సభ్యులు దాతృత్వంతో ముందుకు వచ్చి తమ బాల్య మిత్రుడికి చేతనైనంత సహాయం చేయడం పరిపాటిగా మారింది. ఇదే తరహాలో ప్రతి ఒక్కరు నడుస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని వీరి ఉద్దేశం. మిగిలిన వారి సైతం ఆదర్శంగా తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బాల్యవివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలి.

**-మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సిడిపిఓ,ఎం పూర్ణిమ.**




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 13:** బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జగ్గంపేట ఐసిడిఎస్,సిడిపిఓ, ఎం పూర్ణిమ స్థానిక ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ తోట రవి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిడిపిఓ,ఎం పూర్ణమ స్థానిక ప్రజాప్రతిథులను, అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రజలతోను,అధికారులతోనూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి,తోట గాంధీ,వైసీపీ బొడ్డేటి గణపతి, పలు శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాదరాడ గ్రామ సర్పంచ్ పోటీకి సిద్ధమంటున్న యర్రంశెట్టి పోలారావు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 13:** కోరుకొండ మండలం గాదరాడ గ్రామ సర్పంచ్ గాజనసేన పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి పోలారావు పోటీకి సిద్ధం అంటున్నారు.రానున్న లోకల్ ఎన్నికలలో ఓసి కి కేటాయిస్తే పొలారావు పోటీ చేస్తారని ఆయన గతంలో వార్డ్ నెంబర్ గాను కోరుకొండ సొసైటీ వైస్ చైర్మన్ గాను ఆయన పని చేశారు.ఈ మేరకు కూటమి తరుపున జనసేన పార్టీ నుండి ఆయన పోటీ చేస్తారు అని ఆయన సన్నిహితులు జనసైనికులు తెలియజేశారు. గ్రామంలో కూడా మంచి పేరు ఉందని కూటమి నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని మరియు బంధు వర్గం కూడా ఎక్కువగా ఉండడంతో ఆయనకు అన్ని విధాలుగా భారీ మెజారిటీ పోలరావుకు వస్తుందని కూటమిలో జనసేన పార్టీ తరపున ఆయన పోటీ చేస్తారని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాద పరిహారాలు అందజేత




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాద పరిహారానికి సంబంధించిన రాజీ ద్వారా పరిష్కరించిన కేసులను సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వెల్లడించారు. కోర్టులో కేసు నం.56/2025కు సంబంధించి రూ.42 లక్షల పరిహారాన్ని ఎస్ బీ ఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించేందుకు అంగీకరించగా, పిటిషనర్ తరఫున న్యాయవాది జి. వెంకటేష్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా యు.వి.ఎస్.పి. అవదాని హాజరయ్యారు.

7 అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో కేసు నం.58/2025కు సంబంధించి రూ.32 లక్షల పరిహారాన్ని చోళమండల్ ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించేందుకు ఒప్పుకోగా, ఈ కేసులో పిటిషనర్ న్యాయవాదిగా జి. వెంకటేష్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా పి.ఎల్.ఎన్. ప్రసాద్ వ్యవహరించారు. 5 అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో కేసునం.180/ 2020లో ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.26 లక్షల పరిహారం చెల్లించేందుకు అంగీకరించగా, పిటిషనర్ తరఫున న్యాయవాది కె.వి.వి.ఎస్. రాంప్రసాద్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా సిహెచ్.వి. ప్రసాద్ హాజరై కేసు పరిష్కారానికి సహకరించారు.ఈ కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి ఎం. మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి, విధులు నిర్వహిస్తున్న ఇతర న్యాయమూర్తులు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభనాద్రి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈనెల 14 నుండి 20 వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు ?తూర్పు గోదావరి జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యములో నిర్వహించనున్నట్లు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె తిలక్ కుమార్ శనివారం తెలిపారు. జిల్లా లో విద్యుత్ పొదుపుపై వినియోగదారులకు, విద్యార్థులకు విస్త ృత అవగాహన కలిగేలా పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్త ృత్వ , చిత్రలేఖన పోటీలు, వినియోగదారులకు స్టార్ రేటెడ్ గ ృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించమన్నారు. “విద్యుత్ పొదుపు ఆవశ్యకత నూతన సాంకేతిక విజ్ఞానము” అనే అంశముపై నిపుణులతో ఇంజనీరింగ్ కాలేజీల్లో వర్క్ షాపులు నిర్వహిస్తారనన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయముల యందు అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతములలో జానపద కళాకారులు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయబడునన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు . 20 వ తేదీన బహుమతుల ప్రధానం చేస్తామని తెలిపారు.

## ఆత్మ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 13:**పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తెచ్చేలా వ్యవసాయం అభివృద్ధి చెందాలి.అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలు అందిస్తుంది.వ్యవసాయం చేయడం నామోషీ కాదని, ఆధునిక పద్ధతులు అవలంబిస్తే పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే స్థాయికి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెంలోని శ్రీకృష్ణదేవర కాపు కళ్యాణ మండపంలో నూతనంగా నియమితులైన కొత్తపేట బ్లాక్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తపేట బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుదపా కృష్ణమూర్తి తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయం ద్వారా రూ.10 వేలు, రూ.15 వేల కౌలుతో సరిపెట్టుకోవద్దని, వ్యవసాయాన్ని స్వయం సమృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రకృతి సేద్యం, పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దిగుబడులు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఆత్మ కమిటీలు ఏర్పాటు చేయక రైతులకు మేలు చేయాలన్న ఆలోచనే లేకుండా వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90 శాతం సబ్సిడీ, ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్, స్వయం సహాయక మహిళలు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు పెట్టుకుంటే 35 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టు, నవంబర్ నెలల్లో రూ.5 వేల చొప్పున జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4 వేల జమ చేస్తామని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెరిగిన పింఛన్లు, ఉచిత బస్సు పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతన్న బాగుండాలనే దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్డి అనంతకుమారి, రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కె.వి. సత్యనారాయణ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు, నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కాపు సంఘం ఆధ్వర్యంలో సలాదికి ఘన సత్కారం

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబరు 13:**ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం తరపున డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాజకీయ పార్టీలకు అతీతంగా వాడపల్లి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా (డైరెక్టర్) నియమితులైన సలాది నాగేశ్వరావుకు ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వాడపల్లి వెంకన్న ఆలయ సేవలో భాగస్వామినవ్వడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలోనూ, ఆలయ అభివృద్ధి, సాంప్రదాయాల పరిరక్షణలోనూ నా వంతు కృషి చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మానం జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయల కాపు సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు తరలి రావాలి. ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** నియోజకవర్గంలోని నల్లజర్ల గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం జరుగునున్న క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు తరలిరావాలని శాసనసభ్యులు మద్ది పాటి వెంకట్రాజు పిలుపునిచ్చారు. 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు భిన్నత్వంలో ఏకత్వంగా భావిస్తూ క్రైస్తవులకు క్రిస్మస్ వేడుకలు, హిందువులకు సంక్రాంతి సంబరాలు, ముస్లింలకు రంజాన్ పండుగ వంటివి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత ఏడాది దేవరపల్లి గ్రామ శివారులో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అదే తరహాలో ఈ ఏడాది నల్లజర్ల లో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేశారు. ఈ క్రిస్మస్ వేడుకలకు సుదూర ప్రాంతాల నుండి పలువురు ప్రముఖ క్రైస్తవ సేవకులు హాజరుకానున్నారు. ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు, క్రైస్తవ గీతాలు ఆలపిస్తారు. ఈ కార్యక్రమానికి సుమారు 20,000 మంది హాజరవుతారు అనేది నిర్వాహకుల అంచనా అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లను చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటుచేసిన ఈ క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గ నలుమూలలునుండి క్రైస్తవ సోదరులు తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు.

## కుక్కల కాటుకు బలవుతున్న బాటసారులు





**గోపాలపురం పెన్ పవర్ డిసెంబర్. 13** :మండలంలోని ఆయా గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. అందు గలడు, ఇందు గలడు అనే సందేహమేల,ఎందెందు వెతికిన అందందే గలడు. అన్నట్లు గ్రామ సింహాలుగా పిలవబడే ఈ కుక్కలు ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉంటూ వీర విహారం చేస్తున్నాయి. గ్రామాలు లోని రోడ్ల మీద పడుకుని ఉన్నప్పుడు అటుగా ఎవరైనా వెళితే వెంటనే కరుస్తున్నాయి. ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న కుక్కలు ద్విచక్ర వాహనదారులపై దాడి చేసి మరి కరవడం విశేషం. ప్రస్తుతం అసలే పనులు కాలం కావడంతో సమయంతో సంబంధం లేకుండా వివిధ పనుల నిమిత్తం మనుష్యులు నిత్యం తిరుగుతూనే ఉన్నారు. అదే అదునుగా భావిస్తున్న ఈ కుక్కలు దారి వెంబడి నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. ఇదే తరహాలో గోపాలపురం బీసీ కాలనీకి చెందిన రొంగల రాంబాబు అనే వ్యక్తి కుడి చెయ్యి నీ కుక్క కరిచింది. బలంగా కరవడంతో చర్మం ముద్ద పూడి పడ్డట్టు అయింది. చేతి వెంబడి రక్తం ధారగా కారుతూ ఉండడంతో చుట్టుప్రక్కల వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు సకాలంలో చికిత్స అందించారు. అయితే ఇదే తరహాలో గతంలో గోపాలపురం లోని పెద్దగూడెం లో సైతం పలువురు కుక్క కాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారు. ఇటీవల కాలంలో కుక్క కాటుకు గురైన వారి సంఖ్య రోజుకు పెరుగుతూనే ఉంది. అలాగే కుక్కల కూడా ఎక్కడపడితే అక్కడే ఉంటున్నాయి. కొన్ని సందర్భాల్లో మనుషులు కుక్కలకు భయపడి ఇంటిలో నుండి బయటకు రావడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలకు సంబంధించిన పంచాయతీ అధికారులు స్పందించి మనుష్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ కరుస్తున్న కుక్కల బెడదను తొలగించాలని కోరుతున్నారు.

## బూరుగుపూడి క్రిస్మస్ వేడుకల్లో బత్తుల వెంకటలక్ష్మి..




**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 13:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో రివైరల్ పాస్టర్స్ ఫెలోషిప్ సంఘస్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు వెంకటలక్ష్మికి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి పాస్టర్లకు సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఖండవల్లి లక్ష్మి, ముని, వల్లేపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## 15న పాడేరులో వైసీపీ ర్యాలీ జయప్రదం చేయాలి

* వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 13:**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు పాడేరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తెలిపారు.వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనలతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జీకే వీధి మండలంలోని అన్ని పంచాయితీల నుంచి భారీగా పార్టీ శ్రేణులు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ర్యాలీ అనంతరం ఈ నెల 18న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్‌ను కలిసి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయితీ నుంచి 50 మంది చొప్పున పాడేరుకు రావాలని సూచించారు. ఈ మేరకు వైసీపీ జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణరావు, నాయకులు కొర్ర గౌతమ్, మచ్చల భాను తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన



* మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ప్రజలు
* కూటమి ప్రభుత్వ విధివిధానాలను ప్రశ్నిస్తున్న ప్రజలు
* తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

**విశాఖ తూర్పు,పెన్ పవర్,డిసెంబరు13:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా ఉద్యమం విజయవంతమైందని,దానిలో భాగంగా తూర్పు నియోజకవర్గంలో, సమన్వయకర్త మొల్లి అప్పారావు, నాయకత్వంలో, వార్డు కార్పొరేటర్లు, సమన్వయకర్తలు,నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకులు,వార్డు నాయకులు,మహిళా కార్యకర్తలు,సీనియర్ కార్యకర్తలు సహాయ సహకారాలతో 83500 పైగా సంతకాలు సేకరించడం జరిగినదని,తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారిని అభినందించి, సన్మానించడం జరిగిందని,,రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు,రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే ముగింపు కార్యక్రమంలో భాగంగా,సోమవారం 15 వ తారీఖున,విశాఖ జివిఎంసి గాంధీ బొమ్మ నుంచి మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వరకు జరగబోయే భారీ ర్యాలీలో,ప్రతీ వార్డు నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి నియోజకవర్గజిల్లా రాష్ట్ర నాయకులు బాధ్యతలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముచ్చల లక్ష్మి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేర్ల విజయచందర్,వార్డు అధ్యక్షులు పీతల గోవింద్, పతివాడ కనకరాజు,ముగడ రమేష్,మొల్లి హేమంత్, సత్యాల వెంకట్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,యనమరెడ్డి కుమార్ రెడ్డి,మధుపాడ రవి,బూస రమణారెడ్డి,రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు,రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి చొక్కర శేఖర్,రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి నీలాపు కాళిదాసు రెడ్డి,జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామక ృష?,జిల్లా సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు బోండా ఉమామహేశ్వరరావు, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు దేవరకొండ మార్కండేయులు,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పతివాడ వెంకటలక్ష్మి మరియు నియోజకవర్గంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు వార్డు నాయకులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం పార్టీ పదవులలో నియమితులైన కె.సంధ్య,ఎం.వి.ఎన్ మూర్తి,వనము వరలక్ష్మి,నక్క అప్పలకొండ,సాడి గణేష్ లను సాలువతో సత్కరించారు.

## ఆర్.వి నగర్ పిహెచ్సికి అంబులెన్స్ అందుబాటులోకి రావడం శుభ పరిణామం

వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి)



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆర్.వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ తిరిగి అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు శుభ పరిణామమని వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి) తెలిపారు.ఆర్.వి నగర్ పిహెచ్సికి చెందిన అంబులెన్స్ గత కొంతకాలంగా మరమ్మత్తుల కారణంగా సేవలకు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించడంలో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక వైసిపి నాయకులు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు నవంబర్ 6వ తేదీన వినతి పత్రం సమర్పించి ఆర్.వి నగర్ పిహెచ్సికి అంబులెన్స్ మంజూరు చేయాలని కోరారు.అనంతరం పలు సందరాల్లో పత్రికా ప్రకటనల ద్వారా అంబులెన్స్ అవసరాన్ని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన అధికారులు మరమ్మత్తులకిచ్చిన అంబులెన్స్‌ను పూర్తిగా బాగు చేయించి తిరిగి సేవలకు అందుబాటులో ఉంచారు. దీంతో ఆర్.వి నగర్ పిహెచ్సిలో అంబులెన్స్ కొరత తీరడంతో అత్యవసర రోగులకు ఊరట లభించింది.ఈ సందరరేగా వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు మాట్లాడుతూ, అంబులెన్స్‌ను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చిన అధికారులకు పిహెచ్సి పరిధిలోని ప్రజల తరఫున క ృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఏ యు సెంటెనరీ అలుమ్ని మీట్‌లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా , విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విషు కుమార్ రాజు

**గాజువాక :పెన్ పవర్ , డిసెంబర్ 13** ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ యు సెంటెనరీ అలుమ్ని మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందరరేగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ముగ్గురు విశిష్ట అలుమ్నిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సీనియర్ అలుమ్నిగా గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు ని, సాగునీటి శాఖలో చీఫ్ ఇంజినీర్‌గా సేవలందించిన బి . బ్రహ్మానయ్య ని, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే, ఎస్‌వీసీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి. విషు? కుమార్ రాజుని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారి సేవలను సభాప్రాంగణం ఘనంగా ప్రశంసించింది.

అనంతరం సభను ఉద్దేశించి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ దేశానికి గొప్ప ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనాధికారులను అందించిన ప్రతిష‘త్మక విద్యాసంస్థగా నిలిచిందన్నారు. ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం రాష్ట్ర మౌలిక వసతుల అభివ ృద్ధికి వెన్నెముకగా మారిందని పేర్కొన్నారు. అలుమ్ని -- వర్సిటీ అనుబంధం బలపడితే విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానం పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు.

గత జగన్ రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయాల స్వతంత్రత దెబ్బతిన్నదని విమర్శించారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రా యూనివర్సిటీ వంటి ప్రతిష‘త్మక విద్యాసంస్థల్లో కూడా రాజకీయాలను ప్రవేశపెట్టి అకడమిక్ వాతావరణాన్ని కలుషితం చేశారని మండిపడ్డారు. విద్యాలయాలు జ్ఞానం, పరిశోధనకు కేంద్రాలుగా ఉండాల్సి ఉండగా, పార్టీ రాజకీయాల ప్రభావానికి లోనవడం రాష్ట్ర విద్యా ప్రతిష‘కు తీరని నష్టం చేసిందన్నారు.దీనికి భిన్నంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ విద్యా సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని పల్లా స్పష్టం చేశారు. విద్యను రాజకీయాల నుంచి పూర్తిగా వేరు చేసి, అకడమిక్ స్వతంత్రతకు గౌరవం ఇస్తూ, విద్య–నైపుణ్య–ఉపాధి అనుసంధానానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని ప్రశంసించారు. విశ్వవిద్యాలయాల ప్రతిష‘ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచే దిశగా ఆయన తీసుకుంటున్న నిర?యాలు రాష్ట్ర భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయన్నారు.

యువత శాస్త్రీయ ద ృక్పథం, నైతిక విలువలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని పల్లా సూచించారు. విజనరీ నాయకుడైన చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య ద్వారా ఉపాధి స ృష్టే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకలు కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా, విద్యా విలువల పునరుద్ధరణకు దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.




## కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 13:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ ఏడువారాల వెంకటేశ్వర స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనంతో పుణ్యఫలాలు పొందుతున్నారు.

శనివారం వేకువజామునే ఆలయ అర్చకులు స్వామివారి సన్నిధిలో మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, ఐశ్వర్య లక్ష్మి హెూమం, అలంకరణోత్సవాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తొలి హారతితో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలమనే నమ్మకంతో భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి, స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుంటున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. తాగునీరు, వైద్య సౌకర్యాలు, క్యూ లైన్ల పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది నిరంతరం విధుల్లో ఉన్నారని చెప్పారు.వాడపల్లి క్షేత్రం భక్తిశ్రద్ధలతో సందడిగా మారి, స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది.

## కాపు జెఏసీ ఆత్మీయ సమావేశంలో డాక్టర్ చల్లాకు ఘనసత్కారం



**ఆలమూరు,పెన్ పవర్,డిసెంబరు 13:**కాకినాడ శుభం కాపు కళ్యాణ మండపంలో వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యములో కాపు, బలిజ, ఒంటరి కులాల జెఏసి ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలమూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావును ఘనంగా సత్కరించారు. కాపుల అభ్యున్నతికి పాటుపడుతున్న చల్లా ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు కాపు నాయకులు కొనియాడారు. ఇటీవల కందుకూరు కాపు కుటుంబ బాధితులకు రూ. లక్ష ఇచ్చిన చల్లా సేవా గుణాన్ని పలు జిల్లాల నుండి వచ్చిన కాపు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణ, కాపు ఉద్యమనేత, అమలాపురం పురపాలక సంఘం మాజీ మున్సిపల్ చైర్మన్, హెూటల్ విష్ణు శ్రీ అధినేత నల్లా విష్ణు, అనంతపురం శ్రీనివాస్ రాయల్, చిత్తూరు రాంకుర్తి, వేల్పూరు దొరబాబు, ఒంగోలు పంజా కుమార్, కనిగిరి ఆలపాటి వెంకటేశ్వర్ రావు, గుంటూరు మార్కండేయ,చందు జనార్దన్, విజయవాడ అడపా నాగేంద్ర,సాంబశివరావు, ప్రసాద్, ఆరేటి ప్రభాస్, వేమన శ్రీను, ముత్యాల శ్రీరామ్,వడ్డీ మల్లిఖార్జున రావు, రామిరెడ్డి మురళీ, తుమ్మలపల్లి రమేష్,రాకుర్తి వెంకటేశ్వరరావు, పేరూరి వెంకటేశ్వరరావు, బివిబిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.